# ఇండియన్ ఎకానమీ

## ఆర్థిక సర్వే - 2017-18

### సేవల రంగం (Services)

వ్యవసాయం, పరిశ్రమల రంగం కంటే జీవీఏ (GVA) లో 55.2% వాటాతో సేవల రంగం ముందంజలో ఉంది. అంతేకాకుండా జీవీఏ వృద్ధి రేటులో వ్యవసాయం, పరిశ్రమల కంటే 72.5% వృద్ధితో సేవల రంగం అభివృద్ధి చెందుతోందని 2017 – 18 ఆర్థిక సర్వే పేర్కొంది. ప్రాతిపదిక ధరల్లో జీవీఏ వృద్ధిరేటు సేవల రంగంలో 2014 – 15, 2015 – 16, 2016 – 17లో 9.–7, 9.–7, 7.–7 శాతాలుగా నమోదైంది.

2017 – 18లో మొదటి ముందస్తు అంచనాల ప్రకారం 8.3 శాతం వృద్ధి నమోదైంది. 2017 – 18లో సేవల ఎగుమతుల్లో వృద్ధి 16.2%గా నమోదైంది. దేశంలోని రాష్ట్రాలు, కేంద్రపాలిత ప్రాంతాలను పరిగణనలోకి తీసుకున్నప్పుడు 15కు పైగా రాష్ట్రాలు, కేంద్రపాలిత ప్రాంతాల జీఎస్‌వీఏ (GSVA) లో సేవల రంగం ముందంజలో ఉంది. సేవల రంగంలో దిల్లీ, చండీగఢ్‌లు 80%తో ముందంజలో ఉండగా, 31.7 శాతంతో సిక్కిం దిగువ స్థానంలో ఉంది. 2017 – 18 (ఏప్రిల్ – అక్టోబరు) విదేశీ ప్రత్యక్ష పెట్టుబడుల వాటా ప్రవాహం అన్ని రంగాల్లో 0.8% వృద్ధిచెందగా నిర్మాణ రంగంతో కలిపి టెలికాం, కంప్యూటర్ సాఫ్ట్‌వేర్, హార్డ్‌వేర్ లాంటి 10 అగ్ర రంగాల్లో 15% వృద్ధి నమోదైంది. వాణిజ్య సేవల ఎగుమతుల్లో 2016లో 3.4% వాటాతో ప్రపంచ ఎగుమతుల్లో భారత్ 8వ స్థానంలో ఉంది. సేవల ఎగుమతుల వృద్ధి 2015 – 16లో 2.4 శాతం ఉండగా 2016 – 17లో 5.7 % ఉంది. 2017 ఏప్రిల్ – సెప్టెంబరు మధ్య ప్రయాణ, సాఫ్ట్‌వేర్ సేవలతో కలిపి 16.2% వృద్ధి నమోదైంది. సేవల రంగం దిగుమతుల్లో 2017లో ఏప్రిల్ – సెప్టెంబరు మధ్య 17.4 శాతం వృద్ధి నమోదైంది. నికర సేవల రాబడుల్లో 2017 ఏప్రిల్ – సెప్టెంబరు మధ్య 14.6 % వృద్ధి నమోదైంది.

2016లో 8.8 మిలియన్ల విదేశీ పర్యటకుల రాకతో 9.7% వృద్ధి నమోదైంది. తద్వారా 8.8% వృద్ధితో 22.9 బిలియన్ల డాలర్ల విదేశీ మారక ద్రవ్యం లభించింది. పర్యటక శాఖ తాత్కాలిక సమాచారం ప్రకారం 2017లో 10.2 మిలియన్ల విదేశీ పర్యటకులతో 15.6 శాతం వృద్ధి నమోదైంది. 27.7 బిలియన్ డాలర్ల విదేశీ మారక ద్రవ్యం లభించింది. 20.8% వృద్ధి నమోదైంది. 2016లో భారత్ నుంచి విదేశాలకు వెళ్లే భారతీయుల సంఖ్య 21.9 మిలియన్లుగా నమోదైంది. 2015 నుంచి 2016 మధ్య విదేశాలకు వెళ్లే భారతీయుల వృద్ధి 7.3 శాతంగా ఉంది. 2016లో దేశీయ పర్యటకుల సందర్శన 12.7% వృద్ధితో 1432 మిలియన్లుగా నమోదైంది. 2016లో తమిళనాడు, ఉత్తర్ ప్రదేశ్, ఆంధ్రప్రదేశ్, మధ్యప్రదేశ్, కర్ణాటక రాష్ట్రాలు దేశీయ పర్యటకులను ఆకర్షించడంలో ముందున్నాయి.

ప్రపంచ వారసత్వ ప్రదేశాలుగా గుర్తింపు పొందిన భారత్‌లోని వివిధ ప్రాంతాల సందర్శనకు 'ద హెరిటేజ్ ట్రయల్స్' పేరుతో పర్యటకాన్ని ప్రమోట్ చేస్తున్నారు. నాస్కామ్ (NASSCOM) అంచనాల ప్రకారం సమాచార సాంకేతికత – బిజినెస్ ప్రాసెస్ మేనేజ్‌మెంట్ (IT – BPM) లో 8.1 శాతం వృద్ధితో 139.9 బిలియన్ డాలర్లు 2016 – 17లో సమకూరాయి. ఈ – కామర్స్, హార్డ్ వేర్ కాకుండా ఈ వృద్ధి నమోదైంది. అలాగే IT – BPM ఎగుమతులు 7.6 శాతం వృద్ధితో 116.1 బిలియన్ డాలర్ల విదేశీ మారకం లభించింది. ఈ – కామర్స్ 19.1% వృద్ధితో 2016 – 17లో 33 బిలియన్ డాలర్ల విదేశీ మారక ద్రవ్యం లభించింది. 2017 – 18 ఆర్థిక సంవత్సరం ప్రథమార్ధంలో రిజర్వ్ బ్యాంక్ సమాచారం ప్రకారం సాఫ్ట్‌వేర్ ఎగుమతులు 2.3 శాతం వృద్ధి చెందాయి. IT – ITES ఎగుమతుల్లో 90% వరకు అమెరికా, ఇంగ్లండ్, యూరోపియన్ యూనియన్‌లకే వెళుతున్నాయి. 2017 ప్రథమార్ధంలో రియల్ ఎస్టేట్ రంగంలో విదేశీ ప్రత్యక్ష పెట్టుబడుల ద్వారా 257 మిలియన్ డాలర్లు సమకూరాయి.

జీవీఏలో 2015 – 16లో రియల్ ఎస్టేట్ రంగం 7.7 శాతం వృద్ధి సాధించింది. 2016లో చేసిన రియల్ ఎస్టేట్ చట్టం, 2017 జనవరి 1 నుంచి క్రెడిట్ లింక్డ్ సబ్సిడీ పథకం ద్వారా మధ్య తరగతి ప్రజలకు గృహ వసతి కల్పనలో ప్రభుత్వ చొరవ వల్ల భవిష్యత్‌లో రియల్ ఎస్టేట్ రంగం మరింత వృద్ధి చెందే అవకాశం ఉంది. '2022 నాటికి అందరికీ ఇళ్లు' అనే కేంద్ర ప్రభుత్వ ఆశయానికి రియల్ ఎస్టేట్ అభివృద్ధి దోహదం చేస్తుంది. దేశంలో 50 ప్రధాన నగరాల్లో నేషనల్ హౌసింగ్ బోర్డ్ రెసిడెక్స్ సూచిక ప్రకారం 2017 ప్రథమార్ధంలో 36 నగరాల్లో ఇళ్ల ధరలు పెరిగాయి.

శాస్త్ర, సాంకేతిక నైపుణ్యాలను పెంపొందించడానికి పరిశోధన, అభివృద్ధి సేవల వృద్ధి 2015 – 16లో 41.1% ఉంది. 12.7% వృద్ధితో ప్రపంచ మార్కెట్‌లో భారత ఆర్ అండ్ డీ సేవల వృద్ధి వాటా 22% ఉంది. అయితే జీడీపీలో ఆర్ అండ్ డీ కోసం 1% మాత్రమే కేటాయిస్తున్నారు. ప్రపంచ నవకల్పన సూచిక 2017లో 127 దేశాల్లో భారత్ 60వ స్థానంలో ఉంది. ఇంజినీరింగ్, ఆర్ అండ్ డీ మార్కెట్‌లో 2020 నాటికి 42 బిలియన్ డాలర్ల పెట్టుబడి పెట్టనున్నారు. ముఖ్యంగా వ్యవసాయ, ఫార్మారంగ

పరిశోధనల్లో అధికంగా ఆర్‌అండ్‌డీ కేటాయింపులో ప్రభుత్వం చొరవ చూపిస్తోంది. 2017 – 18 గ్లోబల్ పోటీతత్వ నివేదికలో చైనా కంటే భారత్ మెరుగ్గా ఉంది. రోదసీ రంగంలో ఉపగ్రహ ప్రయోగ సర్వీసుల ద్వారా 2016 – 17లో (ఇస్రో ఆధ్వర్యంలోని Antrix) రూ. 275 కోట్లు ఆర్జించింది. ప్రపంచంలో భారత్ ఈ రకమైన రోదసీ సేవల్లో 2015 – 16లో 1.1% వృద్ధి సాధించింది.

## సామాజిక అవస్థాపనా సదుపాయాలు, సేవలు

2017 – 18 బడ్జెట్ అంచనాల్లో సామాజిక సేవలకు జీడీపీలో 6.6 శాతం కేటాయింపులు చేశారు. 2012 – 13 నుంచి 2014 – 15 వరకు జీడీపీలో 6 % వరకు కేటాయింపులు జరిగాయి. అలాగే దేశంలో 29 రాష్ట్రాల జీఎస్‌డీపీ (GSDP)లో సామాజిక సేవలకు కేటాయింపులు 2014 – 15 నుంచి 2016 – 17 వరకు 6 నుంచి 6.9 % వరకు పెరిగాయి. పిల్లల్లో పౌష్టికాహార లోపం 1990 నుంచి తగ్గుతున్న రిస్క్ ఫ్యాక్టర్ ఎక్కువగానే ఉంది. 2016లో అన్ని రకాలుగా వ్యాధుల భారం 33% ఉంది. 2016లో సాంక్రమికేతర వ్యాధులు 30 నుంచి 55 శాతానికి పెరిగాయి. అపరిశుభ్రత, కలుషిత తాగునీరు, సరైన పారిశుద్ధ్య సదుపాయాలు లేకపోవడం లాంటి కారణాల వల్ల 5% వరకు అనారోగ్యం పాలవుతున్నారు. ప్రపంచ బ్యాంకు అంచనాల ప్రకారం వీటి నిర్మూలనకు జీడీపీలో 6 శాతం వరకు నిధులు అవసరమని తెలుస్తోంది. 2014 అక్టోబరు నాటికి ఓపెన్ డెఫికేషన్‌లో ఉన్న 55 కోట్ల మంది 2018 జనవరి నాటికి 25 కోట్లకు తగ్గారు. దీని ఫలితంగా దేశంలో 296 జిల్లాల్లో 3,07,349 గ్రామాలను ODF (Open Defecation Free)గా ప్రకటించారు. సిక్కిం, హిమాచల్‌ప్రదేశ్, కేరళ, హరియాణా, ఉత్తరాఖండ్, చత్తీస్‌గఢ్, అరుణాచల్‌ప్రదేశ్, గుజరాత్, డామన్ అండ్ డయ్యూ, చండీగఢ్‌లను ODFగా ప్రకటించారు. 2018 జనవరి 16 నాటికి దేశంలో 18.1 కోట్ల గ్రామీణ కుటుంబాల్లో 14.2 కోట్ల కుటుంబాలను విద్యుద్దీకరించారు. 2017 నవంబరు 30 నాటికి మొత్తం విద్యుత్‌లో 18% పునరుత్పాదక శక్తివనరుల ద్వారా (ఉదా: సౌరశక్తి, పవనశక్తి) లభిస్తోంది.

## మూలధన మార్కెట్లు (Capital Markets)

2017 – 18 ఆర్థిక సంవత్సరం ప్రథమార్థంలో (ఏప్రిల్ – నవంబరు) ప్రైమరీ మార్కెట్‌లో ఎక్సెస్ (access) ద్వారా 134 కంపెనీలు రూ. 70,316 కోట్లు సమీకరించాయి. గత సంవత్సరంతో పోల్చినప్పుడు 45.5 శాతం వృద్ధి నమోదైంది. అలాగే 122 పబ్లిక్ ఇష్యూల ద్వారా రూ. 66,641 కోట్ల మార్కెట్ పెరగగా, 12 రైట్స్ ఇష్యూల ద్వారా రూ. 3,675 కోట్ల మార్కెట్లు పెరిగాయి. 2018 జనవరి 10 నాటికి బాంబే స్టాక్ ఎక్ఛేంజ్ (BSE) సెన్సెక్స్ 34,433 పాయింట్ల బెంచ్ మార్క్‌కు చేరుకోగా, నేషనల్ స్టాక్ ఎక్ఛేంజ్ (NSE) నిఫ్టీ సూచిక 9,174 పాయింట్లకు చేరింది.

## విదేశీ వ్యాపారం (External Sector)

ప్రపంచ వ్యాపార వృద్ధి పరిమాణం 2016, 2017, 2018లలో వరుసగా 2.4, 4.2, 4%గా ఉంది. భారతదేశ విదేశీ మారక ద్రవ్య నిల్వలు 2014 – 15, 2015 – 16, 2016 – 17లలో వరుసగా 341.6, 360.2, 270 బిలియన్ డాలర్లు ఉన్నాయి. 2017 డిసెంబరు నాటికి 409.4 బిలియన్ డాలర్లకు చేరాయి. 2012 – 13లో 491 బిలియన్ల డాలర్లు ఉన్న దిగుమతులు 2016 – 17 నాటికి 384 బిలియన్ డాలర్లకు తగ్గాయి. దీనికి ప్రధానంగా ముడిచమురు, పెట్రోలియం ఉత్పత్తులు, బంగారం, వెండి దిగుమతులు తగ్గడం దోహదం చేసింది. వీటి ప్రభావం వల్ల విదేశీ మారక ద్రవ్య నిల్వలు 2018 జనవరి నాటికి 414 బిలియన్ డాలర్లకు పెరిగాయి. 2016 – 17లో ఎగుమతుల విలువ 275.9 బిలియన్ డాలర్లు ఉండగా 2017 – 18 ప్రథమార్థంలో (ఏప్రిల్ – డిసెంబరు) 223.5 బిలియన్ డాలర్లుగా ఉన్నాయి. 2016 – 17లో దిగుమతుల విలువ 384.4 బిలియన్ల డాలర్లు ఉండగా 2017 – 18 ప్రథమార్థంలో (ఏప్రిల్ – డిసెంబరు) 338.4 బిలియన్ డాలర్లుగా ఉన్నాయి. 2012 – 13 నుంచి 2016 – 17 మధ్య వ్యాపార లోటు తగ్గడం వల్ల దాని ప్రభావం ప్రస్తుత ఖాతాలోటుపై సానుకూలంగా మారింది. 2017 – 18లో (ఏప్రిల్ – డిసెంబరు) ఎగుమతుల వృద్ధి 12.1 శాతంగా ఉంది. 2017 – 18 (ఏప్రిల్ – డిసెంబరు) దిగుమతుల వృద్ధి 21.8% గా ఉంది. మొత్తం ఎగుమతుల్లో ఇంజినీరింగ్ గూడ్స్, జెమ్స్, ఆభరణాలు, రసాయనాలు, వాటి ఆధారిత ఉత్పత్తులు ప్రథమ, ద్వితీయ, తృతీయ స్థానాల్లో ఉన్నాయి. 2017 – 18లో (ఏప్రిల్ – నవంబరు) మధ్య ఇంజినీరింగ్ వస్తువులు మొత్తం ఎగుమతుల్లో 25.9 శాతంతో ప్రథమ స్థానంలో ఉన్నాయి. మొత్తం దిగుమతుల్లో పెట్రోలియం, ఇంధనం, లూబ్రికెంట్స్ (POL) దిగుమతులు 22%తో అగ్ర స్థానంలో ఉన్నాయి. 2017 – 18 (ఏప్రిల్ – నవంబరు)లోనే కాకుండా 2015 – 16, 2016 – 17లో దిగుమతుల్లో POL అగ్రస్థానంలో ఉన్నాయి. 2017 – 18లో (ఏప్రిల్ – డిసెంబరు) వ్యాపార లోటు 114.9 బిలియన్ డాలర్లుగా ఉంది. భారత విదేశీ వ్యాపార ప్రధాన భాగస్వాములుగా చైనా, స్విట్జర్లాండ్, సౌదీ అరేబియా, ఇరాక్, దక్షిణ కొరియా ఉన్నాయి. ఈ దేశాలతో విదేశీ వ్యాపార లోటు భారతదేశానికి రుణాత్మకంగా ఉండగా అమెరికా, UAE, బంగ్లాదేశ్, నేపాల్, UKలతో వ్యాపార శేషం ధనాత్మకంగా మిగులుతో ఉంది. చైనాతో అత్యధిక వ్యాపార లోటు ఉన్న భారత్‌కు అత్యధిక దిగుమతులు చైనా నుంచి వస్తున్నాయి. వ్యాపారపరంగా ఇండియా లాజిస్టిక్స్ పర్‌ఫార్మెన్స్ సంచిక (LPI)లో 2016లో ప్రపంచ బ్యాంక్ నివేదిక ప్రకారం 35వ స్థానంలో ఉంది.

**విదేశీ చెల్లింపుల శేషం (Balance of Payments)**

విదేశీ చెల్లింపుల శేషంలో భాగమైన ప్రస్తుత ఖాతాలోటు 2016 – 17 ప్రథమార్ధంలో 3.8 బిలియన్ డాలర్లు (జీడీపీలో 0.4 శాతం) పెరగగా 2017 – 18 ప్రథమార్ధంలో 22.2 బిలియన్ డాలర్లకు చేరాయి. (జీడీపీలో 1.8 శాతం) 2016 – 17 ప్రథమార్ధంలో ఉన్న నికర అదృశ్య ఖాతా మిగులు 45.7 బిలియన్ డాలర్ల నుంచి 2017 – 18 ప్రథమార్ధానికి 52.5 బిలియన్ డాలర్లకు పెరిగింది. ప్రపంచ బ్యాంకు 2017 అక్టోబరు నివేదిక ప్రకారం సౌదీ అరేబియాకు వలసవెళ్లిన భారతీయులు 2015లో 3 లక్షలు ఉండగా, 2016 నాటికి 1.6 లక్షలకు తగ్గారు. విదేశాల్లో నివసిస్తున్న భారతీయులు స్వదేశానికి పంపే నిధుల పరంగా సౌదీ అరేబియా మూడో స్థానంలో ఉంది. విదేశాల్లో ఉన్న భారత వలసదారులు 2015లో 7.8 లక్షలు. 2016లో 5.1 లక్షలకు తగ్గారు. గత సంవత్సరంతో పోల్చినప్పుడు 2017 – 18 ప్రథమార్ధంలో ప్రైవేట్ బదిలీ రాబడులు విదేశాల్లో ఉన్న భారతీయుల నుంచి 10% పెరిగాయి. విదేశీ పోర్ట్ ఫోలియో పెట్టుబడులు 2016 – 17 ప్రథమార్ధంలో 78 శాతం వృద్ధితో 8.2 బిలియన్ డాలర్లు ఉండగా 2017 – 18 ప్రథమార్ధానికి 14.5 బిలియన్ డాలర్లకు పెరగడం భారత ఆర్థిక వ్యవస్థలో వృద్ధికి సంకేతం. గత కొన్ని సంవత్సరాలుగా డాలర్‌తో పోల్చినప్పుడు రూపాయి విలువ నిలకడగా, స్థిరంగా ఉంది.

**రచయిత: దాడి నారాయణరావు**

www.eenadupratibha.net